## కొత్త్వాల దంపతులను సన్మానించిన నవభారత్ విశ్రాంత ఉద్యోగులు





**తొలి సమయం ,పాల్వంచ మార్చి 2 :**
పదవి విరమణ పొందిన పాల్వంచ నవభారత్ కర్మాగారం విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తామని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, మాజీ చైర్మన్ కొత్త్వాల శ్రీనివాసరావు అన్నారు కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన కొత్త్వాల సతీమణి, 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్త్వాల విమలాదేవి ని నవభారత్ విశ్రాంత కార్మికులు ఘనంగా సన్మానించారు పాత పాల్వంచలోని కొత్త్వాల స్వగృహంలో కొత్త్వాల దంపతులను శాలువా, బొకే, స్వీట్లుతో సన్మానించారు ఈ సందర్భంగా కొత్త్వాల మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు మౌలిక సదుపాయాల్లో ఏ సమస్య వచ్చిన పరిష్కారానికై కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ పాండురంగా చారి, చెరుకూరి శేఖర్, ఏం అప్పారావు, సమ్మయ్య, రాజయ్య, బాచి, ఖాజామియా, ఖాజా మొయినుద్దీన్, బాబూ రావు, ప్రభాకర్, డి కృష్ణారావు, చిన్న పందు, వనమా సత్యనారాయణ (చిన బాబు) తదితరులు పాల్గొన్నారు.

## ఎండలో విలవిలలాడుతున్న ఉపాధి కూలీలు



### నెత్తిపై మొరం మోసి కష్టాన్ని పంచుకున్న కాంగ్రెస్ నాయకులు



**తొలి సమయం కొత్తగూడ 02 మార్చి 2026**
మధనపల్లి గ్రామంలో డిసిసి అధ్యక్షుల శిక్షణ కార్యక్రమం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపాధి హామీ (మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో) కూలీలతో కలిసి పని చేసి వారి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో కలసి మట్టి మోసి, మొరం తట్టలను నెత్తిపై మోస్తూ పనిచేసి వారి కష్టాలను అనుభవించారు. కూలీలతో మాట్లాడిన నాయకులు వారి బాధలను క్షుణ్ణంగా ఆరా తీశారు. కూలీలు వ్యక్తం చేసిన ప్రధాన సమస్యలు ఇలా ఉన్నాయి:పని ప్రదేశంలో కనీస త్రాగునీటి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. చిన్నపిల్లలతో వచ్చిన తల్లులు ఎండలోనే కూర్చోబెట్టి పనులు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. టెంట్ సౌకర్యం లేకపోవడంతో పాటు చిన్నారులకు పాలు ఇవ్వడానికి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రథమ చికిత్స కిట్లు లేకపోవడం, పనిముట్లు సరిపడా ఇవ్వకపోవడం వంటి సమస్యలను ప్రస్తావించారు. రోజుకు రెండుసార్లు సంతకాలు పెట్టాలనే నిబంధన వల్ల ఇబ్బందులు పెరిగాయని పేర్కొన్నారు. గతంలో గ్రామపంచాయితీ స్థాయిలో ఉపాధి పనులపై తీర్మానాలు చేసుకునే అవకాశం ఉండేదని, ప్రస్తుతం కాంట్రాక్టర్ నిర్ణయాల మేరకే పనులు జరుగుతున్నాయని వాపోయారు. కూలీలు నాలుగు నుండి ఐదు వారాల వరకు పడకపోవడంతో కుటుంబాలను పోషించలేక అల్లాడుతున్నామని తెలిపారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఆకలితో పని చేయాల్సి వస్తోందని, కనికరం లేకుండా పని చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను గమనించిన డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ, "రాబోయే రోజుల్లో పనికి ఆహారం కల్పించే విధంగా చర్యలు తీసుకోవడానికి కృషి చేస్తాం. కూలీల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మీ పక్షాన నిలబడుతుంది. మీకు ఎలాంటి సమస్య వచ్చినా పోరాటం చేసి పరిష్కారం సాధిస్తాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి కార్యదర్శి మీనాక్షి, సచిన్ రావు, సచిన్ సవంత్, పలాక్ వర్మ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ కూలీలతో కలిసి పని చేసి, వారి కష్టాలను అడిగి తెలుసుకుని ఐక్యతను చాటారు. ఈ కార్యక్రమం కూలీలకు నూతన ఆశలు నింపగా, వారి సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.

## కొనసాగుతున్న డీసీసీ అధ్యక్షుల శిక్షణ శిబిరం




**తొలిసమయం, కొత్తగూడెం, మార్చి 02 :**
వికారాబాద్ సమీపంలోని అనంతగిరి హిల్స్ లో గత తొమ్మిది రోజులుగా కొనసాగుతున్న డీసీసీ అధ్యక్షుల శిక్షణ శిబిరం ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన విపక్ష నేత, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ గారిని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచనల మేరకు డీసీసీ అధ్యక్షురాలతో మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్.